ప్రజాశక్తి

శనివారం 26 ఏప్రిల్ 2025

5

అనంతపురం

20న కార్మిక సంఘాల సమ్మె

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం రూరల్

మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే 20వ తేదీ దేశ వ్యాప్తంగా చేపట్టనున్న సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో శుక్రవారం మున్సిపల్ వర్కర్స్ యూనియన్(సిఐటియు అనుబంధం) జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అచ్యుత్ ప్రసాద్ మాట్లాడుతూ లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, విశాఖ ఉక్కు, రైల్వే ప్రయివేటీకరణ ఆపాలని, ప్రభుత్వ ఆధీనంలో ఉన్న రంగాలను ప్రయివేటు, కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఆయా అంశాలపై చేపట్టనున్న సమ్మెలో ప్రతి కార్మికుడు పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి వన్నూరుస్వామి, నాయకులు తిమ్మప్ప, వెంకటేశులు, శివకుమార్, వెంకట రమణ, నటరాజ్, ఎల్లక్క, దుర్గమ్మ, తదితరులు పాల్గొన్నారు

పెద్దారెడ్డి చుట్టూ వివాదం..!

- మొన్న ఇల్లు నేడు భూముల సమస్య
- అక్రమంగా భూమి కొన్నారంటూ విచారణ
- అధికారం పోగానే సీన్ రివర్స్

ప్రజాశక్తి -అనంతపురం ప్రతినిధి

అధికారం ఉంటే ఏం చేసినా రైట్ గానే కనిపిస్తుంది. తప్పు కూడా ఒప్పే అన్న విధంగా అంతా నమ్మాల్సి వస్తుంది. అదే అధికారం పోతే సీన్ మొత్తం రివర్స్ అవుతుంది. ఒక్కోసారి మంచి కూడా చెడుగానే కనిపిస్తోంది. తాజాగా తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి విషయంలో కూడా అదే జరుగుతోంది. మొన్నటి వరకు ఐదేళ్ల పాటు ఎమ్మెల్యేగా ఉన్న పెద్దారెడ్డికి కూటమి ప్రభుత్వంలో వరుసగా ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. గత ఐదేళ్ల తప్పిదాలపై వరుసగా ప్రభుత్వానికి ఫిర్యాదులు వెళ్తున్నాయి. తాడిపత్రిలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పెద్దారెడ్డి ఒక ఇల్లు నిర్మించుకున్నారు. ఆ ఇంటి ముందు భాగం మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించి నిర్మించారని ఆరోపణలున్నాయి. మున్సిపల్ ఛైర్మన్ హోదాలో ఉన్న ఆయన ఆఇంటిని కూల్చివేస్తామని ప్రకటించారు. ఇదే విషయంపై అధికారులు నోటీసులు కూడా ఇచ్చామని చెబుతున్నారు.

తెరపైకి భూ వివాదం..!

పెద్దారెడ్డి ఇంటి వివాదం నడుస్తుండగానే భూముల అంశంపై తెరపైకి వచ్చింది. గత ఐదేళ్లలో ఆయన కొన్ని భూముల విషయంపై ఫోకస్ చేసి వాటిని ముఖ్యమంత్రి వరకు జెసి.ప్రభాకర్ రెడ్డి తీసుకెళ్లారు. గతేడాది నవంబర్ 25న సిఎంఒకు లేఖ రాశారు.

> **తాడిపత్రిలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మరో వివాదంలో చిక్కుకున్నారు. ఇప్పటికే తాడిపత్రిలో మున్సిపల్ స్థలంలో ఇళ్లు నిర్మించుకున్నారని, దీనిని కూల్చివేస్తామంటూ మున్సిపల్ ఛైర్ పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ప్రకటించారు. తాజాగా తన సొంత ప్రాంతంలో అక్రమంగా భూములు లాక్కున్నారంటూ ఇన్‌ఛార్జి మంత్రికి పెద్దారెడ్డిపై జెసి.ప్రభాకర్‌రెడ్డి మరొక ఫిర్యాదు చేశారు. గతంలోనే దీనిపై విచారణ చేయాలని ఆదేశించినా.. ఎందుకు చేయడం లేదని నిలదీయడంతో దానిపై అధికారులు ఇప్పుడు విచారణ చేపట్టారు. ఇంతకీ పెద్దారెడ్డి విషయంలో ఏం జరుగుతోందన్న విషయంపై రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది.**

ఇందులో పుట్లూరు మండలంలోని కోమటికుంట్ల, చిన్నమల్లెపల్లి, గరుగుచింతలపల్లి గ్రామాల్లో గత నాలుగు సంవత్సరాల క్రితం పెద్దారెడ్డి ఆయన కుటుంబ సభ్యులు కలిసి దాదాపు 126.9 ఎకరాల్లో సాగుభూమి కొన్నారు. సదరు భూమిలో గతంలో సోలార్ ప్లాంట్ నిర్మాణం కోసం కొన్న కొంతమంది చిన్న రైతుల నుంచి అక్రమంగా ఎంతో కొంత డబ్బులు ఇచ్చి బెదిరించి వారి నుంచి కొన్నారనేది ప్రస్తుతం ఉన్న ఆరోపణ. 126.90 ఎకరాలు కేతిరెడ్డి పెద్దా రెడ్డి, వారి కుటుంబ సభ్యులు దగ్గర ఉంటే, అది సీలింగ్ చట్టం కింద అక్రమమని అందుకే ఆ భూమిని ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుని పేదలకు సాగుకు ఇవ్వాలని జేసీ ప్రభాకర్ రెడ్డి ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేయాలని ఉన్నతాధికారుల ఆదేశాలు వచ్చినా స్థానికంగా ఉన్న అధికారులు పట్టించుకోలేదని జెసి.ప్రభాకర్ రెడ్డి ఆరోపిస్తున్నారు. ఇదే విషయాన్ని పుట్లూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇన్‌ఛార్జి మంత్రి టిజి.భరత్ దృష్టికి ఇటీవల తీసుకెళ్లారు. పెద్దారెడ్డి ప్రభుత్వ భూముల ఆక్రమణ, సోలార్ భూములను బలవంతంగా రాపించుకోవడం, రస్తా దారికి గేటు వేయడంపై రెవెన్యూ అధికారులకు పలుమార్లు విన్నవించుకున్నా పట్టించుకోలేదన్న విషయాన్ని మంత్రి దృష్టి తీసుకెళ్లారు. భూమి సర్వే చేసి విచారణ జరపాలని ఆదేశాలు జారీ చేసి 5 నెలలు కావస్తున్నా పట్టించుకోలేదని మంత్రి టిజి భరత్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో మంత్రి స్పందిస్తూ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతామన్నారు. మంత్రి ఆదేశాలతో ఈ భూములను రెవెన్యూ అధికారులు పరిశీలించారు. హద్దుల రాళ్లను తనిఖీ చేశారు. సర్వే పూర్తయిన వెంటనే నివేదికను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇలా వరుస వివాదాల్లో చిక్కుకుపోతున్న పెద్దారెడ్డి అంశం వైసిపి శ్రేణులను కలవరపాటుకు గురి చేస్తోంది.

ఉగ్రదాడి అత్యంత దుర్మార్గం

- నిందితులను కఠినంగా శిక్షించాలి
- సిఐటియు, యుటిఎఫ్, ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

కాశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడి అత్యంత దుర్మార్గమైన చర్యని, దీనిని ప్రతి ఒక్కరూ ఖండించాలని సిఐటియు, యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ నేతలు పేర్కొన్నారు. కాశ్మీర్ పహల్గంలో ఉగ్రవాదుల దాడులను నిరసిస్తూ అనంతపురం నగరంలో శుక్రవారం రాత్రి కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేపట్టారు. టవర్‌క్లాక్ సర్కిల్ నుంచి ఉపాధ్యాయ భవన్ వరకు ర్యాలీ నిర్వహించి మృతులకు నివాళి అర్పించారు. ఉపాధ్యాయ భవన్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో సిఐటియు, యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎస్.నాగేంద్రకుమార్, లింగమయ్య, ఓతురు పరమేష్ మాట్లాడుతూ కాశ్మీర్‌లో ఉగ్రవాదులు జరిపిన దాడి హేయమైన చర్యన్నారు. ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మతం పేరుతో ఉగ్రదాడులకు పాల్పడే వారిని క్షమించరాదన్నారు. ఈ సంఘటనకు కొంత మంది మతోన్మాదులు మతం రంగు పులిమి ప్రజల మధ్య ఐక్యతను చీల్చేందుకు ప్రయత్నిస్తుండడం విచారకరం అన్నారు. దాడిలో మరణించిన వారందరూ భారతీయులు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వ నిఘా వైఫల్యమే దాడికి కారణం అన్నారు. నిఘా వైఫల్యం, భద్రతా లోపాలపై సమగ్ర విచారణ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గోవిందరాజులు, సీనియర్ నాయకులు మహమ్మద్ జిలాన్, రమణయ్య, కోటేశ్వరప్ప, శివానంద, సరళ, దేవేంద్రమ్మ, రాజేంద్ర, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎంనాగమణి, ముత్తుజ, వెంకటనారాయణ, రమాదేవి, శ్రీనివాసులు, రామాంజనేయులు, శ్రీనివాసరావు, తిరుమలేష్, ఎర్రిస్వామి, ఎస్ఎఫ్ఐ నాయకులు గిరి, నాగభూషణం, భీమేష్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురంలో కొవ్వొత్తులతో ప్రదర్శన చేస్తున్న సిఐటియు, యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు

వడ్డీ కట్టించుకుని రైతు రుణాలు రెన్యువల్ చేయాలి

తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతుసంఘం నాయకులు

ప్రజాశక్తి-రాయదుర్గం

రైతులు పంటలు, బంగారు ఆభరణాలపై తీసుకున్న రుణాలను వడ్డీ మాత్రమే కట్టించుకుని రెన్యువల్ చేయాలని సిపిఎం, ఎపి రైతు సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం సిపిఎం, ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ నాగరాజు, స్థానిక యూనియన్ బ్యాంక్, ఎపిజిబి మేనేజర్లకు వినతిపత్రాలు ఇచ్చారు. ఎపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్.రాయుడు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి.మల్లికార్జున, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం.మల్లికార్జున మాట్లాడుతూ వరుస కరువులో చేతిలో చిల్లిగవ్వ లేక రైతులు ఇబ్బందులు పడుతున్న తరుణంలో పంట రుణాలకు అసలు, వడ్డీ కట్టి రెన్యువల్ చేసుకోవాలని చెప్పడం తగదన్నారు. రైతుల బంగారు, పంట రుణాలను వడ్డీ కట్టించుకుని రెన్యువల్ చేయాలన్నారు. బ్యాంకుల వద్ద తాగునీరు, నీడ కల్పించాలని, బ్యాంకులు సర్క్యులర్స్‌ను తెలుగులో నోటీస్ బోర్డులో పెట్టాలన్నారు. ప్రతి రైతుకు కిసాన్ క్రెడిట్ కార్డు ఇవ్వాలన్నారు. పంట రుణాలు మార్ట్‌గేజ్(తాకట్టు) లేకుండా రూ. 5 లక్షల వరకూ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, శంకర్ పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయం ముందు వేచి ఉన్న రైతులు

రెగ్యులర్ తహశీల్దార్ లేక అవస్థలు

కార్యాలయం వద్ద రైతుల పడిగాపులు

ప్రజాశక్తి-యల్లనూరు

మండలానికి రెగ్యులర్ తహశీల్దార్ లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో 2023 సంవత్సరం నుంచి 85 నిట్టూరు, మెడికర్తి, చింతకాయమంద, కాచర్లకుంట తదితర గ్రామాల్లో ల్యాండ్ యాక్ట్ ద్వారా రైతుల భూములు రీ సర్వే చేశారు. అప్పటి రీ సర్వేలో రైతులకు సరైన అవగాహన లేక సమస్యాత్మక భూములను రీ సర్వే చేసి జాయింట్ కింద ఉంచారు. ప్రస్తుతం ఆ భూములు మ్యూటేషన్ కాక పంట రుణాల రెన్యువల్‌కు రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ఆన్‌లైన్‌లో భూమికి సంబంధించిన వన్‌బి రావడం లేదు. ఇలాంటి తరుణంలో మండలానికి రెగ్యులర్ తహశీల్దార్ లేకపోవడం రైతులను మరింత ఇబ్బందుల పాలుజేస్తోంది. పుట్లూరు తహశీల్దార్‌కు యల్లనూరుకు ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు. పూర్తి స్థాయిలో తహశీల్దార్ ఇక్కడ లేకపోవడంతో రైతుల వన్‌బి ఇతర సమస్యలను కార్యాలయం అధికాలెవరూ పట్టించుకోవడం లేదు. తహశీల్దార్ డిజిటల్ సంతకం కోసం నిత్యం పదుల సంఖ్యలో రైతులు కార్యాలయం వద్ద నిరీక్షిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి యల్లనూరుకు పూర్తి స్థాయి తహశీల్దార్‌ను నియమించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

బిటిపికి పూర్వ వైభవం తెస్తాం

ప్రభుత్వ విప్ కాలవ

ప్రజాశక్తి-రాయదుర్గం

కృష్ణా జలాలు తీసుకొచ్చి భైరవానితిప్ప ప్రాజెక్టుకు పూర్వ వైభవం తెస్తామని, తద్వారా ఈ ప్రాంత రైతుల జీవితాల్లో వెలుగులు నింపుతామని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు భరోసా ఇచ్చారు. ప్రస్తుతం బిటిపి కింద సాగులో ఉన్న పంట పొలాలను శుక్రవారం కాలవ సందర్శించారు. చేతికొచ్చిన వరి పంటను పరిశీలించి దిగుబడిపై రైతులతో ముచ్చటించారు. ఈ ఏడాది చివరి ఆయకట్టు వరకూ నీరందించామన్నారు. 1960-70 కాలంలో బిటిపి కింద ఏటా 16వేల ఎకరాలకు పైగా సాగయ్యేదన్నారు. ఆ తర్వాత వర్షాభావ పరిస్థితులు, ఇతరత్రా కారణాలతో ప్రాజెక్టులో నీటి లభ్యత తగ్గడంతో సాగు విస్తీర్ణం తగ్గిందన్నారు. 15 ఏళ్ల నుంచి పరిస్థితి మరింత దారుణంగా మారిం దన్నారు. నీరందక భూములు బీడుగా మారాయన్నారు. పనుల్లేక రైతులు, వ్యవసాయ కూలీలు వలస వెళ్లే దుస్థితి ఏర్పడిందన్నారు. బిటిపి పరివాహక ప్రాంతంలో నీటి లభ్యత తగ్గిపోతున్న విష యాన్ని 2014-19లోనే సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా జీడిపల్లి నుంచి కృష్ణా జలాల తరలింపు నకు ఆమోదించారన్నారు. 2018లో రూ. 968 కోట్లతో పనులు ప్రారంభించి 30శాతం వరకూ పనులు పూర్తి చేయగా, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసిపి నిర్లక్ష్యం చేసిందన్నారు. మళ్లీ ఇప్పుడు పనులు ప్రారంభించి, సార్వత్రిక ఎన్నికల్లోపు మిగిలిన పనులు పూర్తి చేసి బిటిపికి కృష్ణా జలాలు తీసుకొస్తామని హామీ ఇచ్చారు.

పంట పొలాన్ని పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు

కలగోడులో గోకులం షెడ్డు ప్రారంభం

ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తనకు 'ఓటు వేసే బాధ్యత ప్రజలు తీసుకుంటే ఈ ప్రాంతం అభివృద్ధి బాధ్యత నేను తీసుకుంటా' అని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు తెలిపారు. గుమ్మగట్ట మండలంలోని కలగోడు గ్రామంలో ఉపాధి హామీ ద్వారా నిర్మించిన గోకులం (పశువుల)షెడ్డును శుక్రవారం కాలవ ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గంలో ఎవరూ ఊహించని, చేయలేనంత అభివృద్ధి తన హయాంలో జరిగిందన్నారు. బిటిపికి పైనున్న కర్నాటక నుంచి నీరు రావాలనే అంతా ఆలోచించారు కానీ కృష్ణా జలాలను ఎత్తిపోయవచ్చనే ఆలోచన ఎవరూ చేయలేదన్నారు. ఈ విషయాన్ని తాను సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి బిటిపికి కృష్ణా జలాల తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరానన్నారు. అలాగే రూ. 300 కోట్లతో నర్సాపురం, భూపసముద్రం, ఆవులదట్ల ఉపకాలువ పనుల ను మంజూరు చేయించామన్నారు. మరోవైపు మాల్యం ఉపకాలువ, హెచ్చెల్సీని అనుసంధానిస్తూ ఉంతకల్లు రిజర్వాయర్ నిర్మాణం చేపడతామన్నారు.

కార్పొరేషన్‌లో ఇద్దరు డిప్యూటీ కమిషనర్లు..!

నూతన డిసిగా పావని.. రిలీవ్ కాని వెంకటేశ్వర్లు

డీమ్డ్ టు రిలీవ్ నిబంధనలు వర్తించవా..?

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

కార్పొరేషన్ డిసి కార్యాలయం

అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌లో గతంలో ఎన్నడూ లేని విధంగా ఇద్దరు డిప్యూటీ కమిషనర్లు విధులు నిర్వహిస్తున్నారు. నూతన డిప్యూటీ కమిషనర్‌గా డాక్టర్ పావని వారం రోజుల క్రితం విధుల్లో చేరారు. ఆమె వచ్చినా గతంలో పని చేస్తున్న డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు ఇంకా రిలీవ్ కాలేదు. నెలన్నర క్రితమే ఆయనకు హిందూపురం ఇన్‌ఛార్జి అసిస్టెంట్ కమిషనర్‌గా బదిలీ ఉత్తర్వులు అందాయి. అయినా ఆయన రిలీవ్ కాలేదు. బదిలీ ఉత్తర్వులు అందుకున్న వెంటనే తమకు కేటాయించిన స్థానాలకు సంబంధిత అధికారులు డీమ్డ్ టు రిలీవ్‌గా వెళ్లాల్సి ఉంటుంది. వెంకటేశ్వర్లుకు ఇప్పటికే రెండు ఉత్తర్వులు జారీ అయినా రిలీవ్ కాకపోవడం గమనార్హం. కావాలనే ఆయన ఇక్కడి నుంచి వెళ్లడం లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అవసరం ఉన్నా లేకున్నా రెవెన్యూ విభాగంలో అదనంగా మరో ఇద్దరు రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ల నియామకం జరిపేందుకే ఆయన రిలీవ్ కాకుండా ఉన్నారనే వాదన కూడా కార్పొరేషన్‌లో విన్పిస్తోంది. గతంలో రెవెన్యూ విభాగంలో బదిలీల ముసుగులో లక్షలాది రూపాయలు చేతులు మారిన ఉదంతాలు ఉన్నాయి. తిరిగి అదే పునరావతం కానున్నట్టు ఆ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఓ ఉన్నతాధికారి అండదండలు పుష్కలంగా ఉండటంతో డీసీ వెంకటేశ్వర్లు రిలీవ్ కాకుండా అనంతలోనే ఉన్నట్లు తెలుస్తోంది. కార్పొరేషన్‌లో సాధారణ ఉద్యోగులకు ఒకలా, ఉన్నతాధికారులకు మరొకలా నిబంధనలు అమలు చేస్తుండడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన

అన్ని బస్టాండ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయండి

కలెక్టర్ వినోద్ కుమార్, ఎస్పీ జగదీష్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

రోడ్డు భద్రతపై విస్తతమైన అవగాహన కల్పించాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, ఎస్పీ జగదీష్‌లు సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా రోడ్డు భద్రతా, ఎన్సీఓఆర్డీ జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బ్లాక్ స్పాట్లలో పోలీస్ శాఖ కోరుకున్న విధంగా ప్రమాదాలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు జాగ్రత్తగా అమర్చాలన్నారు. ఆయా చోట్ల సూచిక బోర్డ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన కల్పించాలన్నారు. అన్ని బస్టాండ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రయాణికులకు తాగునీరు అందించాలని ఆర్టీసీ ఆర్ఎంను ఆదేశించారు. ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలపై అవసరమైన అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఆర్‌అండ్‌బి ఎస్ఈ రాజగోపాల్, డిటిసి వీర్రాజు, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా॥వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై తయారు చేసిన పోస్టర్లను విడుదల చేస్తున్న కలెక్టర్, ఎస్పీ ఇతర అధికారులు

1 నుంచి ప్లాస్టిక్ నిషేధం : కమిషనర్

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం రూరల్

మున్సిపాలిటీ పరిధిలో మే 1వ తేదీ నుంచి ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నిషేధిస్తున్నట్లు కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ స్పష్టం చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం పట్టణంలోని వ్యాపా రులు, హోటల్ యజమానులతో సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ వేడి పదార్థాలను ప్లాస్టిక్ కవరులో పార్సిల్ చేయడం వల్ల కవరు వేడెక్కి మైక్రో ప్లాస్టిక్స్ ఆహారంలో కలిసి ఫుడ్ పాయిజన్ జరిగి తద్వారా ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఎవరైనా అతిక్రమిస్తే మొదటిసారి రూ. 2500 జరిమానా, రెండోసారి రూ. 5వేలు, మూడోసారి షాపు లేదా హోటల్‌ను సీజ్ చేస్తామ న్నారు. కావున వ్యాపారులు, తోపుడుబండ్ల వ్యాపారులు, హోటల్, బేకరీ నిర్వాహకులు ఎట్టి పరిస్థితుల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వాడకూడదని దాని స్థానంలో బయో డీగ్రేడబుల్ ప్లాస్టిక్‌ను మాత్రమే ఉపయోగించాలని సూచించారు. సమావేశంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ అలీఖాన్, వార్డ్ శానిటేషన్ ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీలు, మర్చెంట్ అసోసియేషన్ సభ్యులు, ఇతర వ్యాపారులు పాల్గొన్నారు.

మలేరియా నివారణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-రాయదుర్గం

మలేరియా నిర్మూలన అందరి బాధ్యత అని, ప్రజల భాగస్వామ్యంతోనే మలేరియా అంతం అని కణేకల్లు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ జస్వంత్, ఆరోగ్య విద్యా బోధకులు లక్ష్మీనారాయణ, మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్ తెలిపారు. ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని 17వ వార్డు, వడ్డే కాలనీలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు శాంతకుమారి, పారిశుధ్య కార్యదర్శి ఓంకార్, ఆరోగ్య కార్యదర్శి ప్రమీల, శోభా, నళిని, రూపా, ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

రాయదుర్గంలో మలేరియా నివారణ ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

బొమ్మనహాల్ : ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. బొమ్మనహాల్, శ్రీధర్‌ఘట్ట, దర్గాహొన్నూరు, పిహెచ్‌సిల పరిధిలో వైద్య సిబ్బంది ర్యాలీలు నిర్వహించారు.

'పది' ప్రతిభా విద్యార్థికి కలెక్టర్ అభినందన

విద్యాభ్యాసానికి సహకరిస్తామని హామీ

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 592 మార్కులు సాధించిన కెఎస్ఆర్ ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థిని చౌళ గోస్పజను కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ అభినందించారు. శుక్రవారం విద్యార్థిని తల్లికి ఫోన్ చేసి విద్యార్థిని ప్రతిభ పట్ల కలెక్టర్ మాట్లాడి అభినందించారు. ప్రభుత్వ ఎయిడ్ పాఠశాలలో చదివిన గోస్పజ మూడవ స్థానంలో నిలవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థిని తల్లి తాను ఒంటరి మహిళనని టైలరింగ్ చేసుకుంటూ ఇద్దరు ఆడపిల్లల్ని చదివించుకుంటూ జీవిస్తున్నానని కలెక్టర్‌కు తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో మంచి సౌకర్యాలతో విద్యా బోధన అందిస్తున్నారని, అక్కడ సీటు వస్తే అక్కడే చేర్పించాలని కలెక్టర్ సూచించారు. చదువు కోసం ఎలాంటి సహాయం కావాలన్న తమను, విద్యా శాఖ అధికారులను సంప్రదిస్తే తప్పకుండా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. గోస్పజ తల్లి తమకు ఇంటి స్థలం ఉందని, ప్రభుత్వం తరుపున ఇల్లు నిర్మించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ స్పందించి గృహ నిర్మాణ శాఖ అధికారులు సంప్రదించి వివరాలు తీసుకుని ఇంటి నిర్మాణం చేసేలా చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు.

ఉద్యాన రైతులకు సస్యరక్షణ చర్యలపై అవగాహన

బ్రహ్మసముద్రం : మండలంలోని ఉద్యాన రైతులకు పంటల సాగులో సస్యరక్షణ చర్యలు, తెగుళ్ల నివారణపై ఎంటమాలజీ ప్రొఫెసర్ రామయ్య అవగాహన కల్పించారు. ఆయన శుక్రవారం మండలంలోని తీటకల్లు గ్రామంలో మామిడి తోటను పరిశీలించారు. మామిడిలో తామరపురుగు నివారణ, సస్యరక్షణ చర్యలను రైతులకు వివరించారు. ప్రొఫెసర్ మాట్లాడుతూ ఉద్యాన రైతులు తగిన జాగ్రత్తలు, సస్యరక్షణ, నివారణ చర్యలు పాటిస్తే దిగుబడి, రాబడి పెంచుకోవచ్చు అన్నారు. ఆయన వెంట ఉద్యన అధికారి కృష్ణతేజ, ఆర్ఎస్‌కె ఉద్యోగులు, మామిడి రైతులు ఉన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ

అర్జీలు స్వీకరిస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం

ప్రజా సమస్యల పరిష్కారంపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రత్యేక చొరవ చూపుతున్నారని అనంతపురం అర్బన్ టిడిపి నాయకులు అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన మేరకు శుక్రవారం అర్బన్ టిడిపి కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలో వివిధ కాలనీలకు సంబంధించిన ప్రజలు తమ సమస్యల్ని చెప్పుకొన్నారు. ప్రజల సమస్యలు ఓపిగ్గా విని అర్జీలు స్వీకరించారు. ప్రజలు ఇచ్చిన ప్రతి అర్జీని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, అధికార భాషా సంఘం మాజీ ఛైర్మన్ పొట్లూరి హరికృష్ణ, కార్పొరేషన్ డైరెక్టర్లు పిఎల్ఎన్ మూర్తి, పరమేశ్వర్, పోతుల నరసింహులు, కడియాల కొండన్న, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, ఈడిగ నాగభూషణం, వెంకటేశ్వరరెడ్డి, వడ్డే హరి, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైపుద్దీన్, మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి జెఎం బాషా, ఎస్టీ ఎల్ నగర అధ్యక్షుడు మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీటీకి విదేశీ నిధులు అడ్డుకోవడం బాధాకరం

ప్రజాశక్తి-డి.హీరేహాల్

జిల్లాలోని పేదల వరప్రధాయినిగా ఉన్న రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు (ఆర్‌డిటి)కి కేంద్ర ప్రభుత్వం విదేశీ నిధులను అడ్డుకోవడం బాధాకరమని సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు ఎం.మల్లికార్జున శుక్రవారం ఒక ప్రకటనలో అన్నారు. ఆర్‌డిటి సంస్థ 1969 నుంచి జిల్లాలోని బడుగు, బలహీన వర్గాలు, దళిత, గిరిజనులకు తిండి, విద్య, వైద్యం అందిస్తోందన్నారు. దీనికితోడు ఆటల పోటీలు నిర్వహించి క్రీడాకారులుగా తీర్చిదిద్దుతోందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆర్డీటీకి విదేశీ నిధులను పునరుద్ధరించాలని కోరారు. ఆర్‌డిటి విదేశీ నిధులను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27న ఆదివారం అనంతపురంలోని ఎపి పెన్షనర్స్ భవన్‌లో రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న రౌండ్‌టేబుల్ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మేధావులు హాజరై తమ విలువైన సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు.

జిల్లావ్యాప్తంగా కార్డెన్ సెర్చ్

దుకాణంలో సోదాలు చేస్తున్న పోలీసులు

ప్రజాశక్తి -అనంతపురం క్రైం

ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లాలోని పలు సమస్యాత్మక గ్రామాలు, కాలనీల్లో శుక్రవారం కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించారు. ఇందులో భాగంగా రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్, అనుమానితులు మరియు పాత కేసుల్లోని నిందితులపై ప్రత్యేక నిఘా వేసి ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. గ్రామాల్లో బెల్టు దుకాణాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆయా గ్రామాలలో ప్రజలకు సూచించారు. కర్నాటక మద్యం, నాటు సారా, గుట్కా నియంత్రణ కోసం అనుమానితుల, పాత కేసుల్లోని నిందితుల ఇళ్లల్లో పశువుల పాకలు, గడ్డివాములు, దుకాణాలు, బడ్డీ కొట్లలో క్షుణ్ణంగా తనిఖీలు కొనసాగించారు. అక్రమ మద్యం జోలికెళితే చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. పాత కేసుల్లో నిందితులతో సమావేశమై పాత పంథా కొనసాగించకుండా సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. బెల్టు దుకాణాలు నిర్వహించి మద్యం విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని పోలీసులు ఆయా గ్రామాలలో హెచ్చరించారు.

సమైక్య ఉద్యమంతోనే సాగునీరు సాధ్యం

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.జగదీష్

ప్రజాశక్తి-గుంతకల్లు

నియోజకవర్గంలో సాగునీరు సాధించేందుకు జెండాలు, ఎజెండాలు పక్కనపెట్టి రైతులకు అండగా సమైఖ్య ఉద్యమానికి సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.జగదీష్ పిలుపునిచ్చారు. శుక్రవారం సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్ అధ్యక్షతన నియోజకవర్గంలోని రైతులకు హంద్రీనీవా ద్వారా సాగునీరు సాధన కోసం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే పరిశ్రమలైనా రావాలి.. సాగునీరైనా ఉండాలన్నారు. పరిశ్రమల మాట ఎలా ఉన్నా గుంతకల్లు మీదుగా హంద్రీనీవా కాలువ పోతున్నా ఒక్క ఎకరాకు కూడా నీరు ఇవ్వలేదన్నారు. ఈనేపథ్యంలో రాజకీయాలకు అతీతంగా సాగునీటి పోరాట కమిటీని ఏర్పాటు చేసి పల్లెపల్లెల్లో తిరగాలన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బి.గోవిందు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి, సహాయ కార్యదర్శి బి.మహేష్, రైతు సంఘం నాయకులు మందాలప్ప, పులిగుట్టపల్లి జయ రాములు, మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు, పట్టణ కార్యదర్శి ఎస్.గోపీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలి

మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి

ప్రజాశక్తి-గుత్తి

పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా 30 శాతం మధ్యంతర భృతి (ఐఆర్)ని ప్రభుత్వం ప్రకటించాలని మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని పద్మ వాణి ఉన్నత పాఠశాలలో ఎస్ టియు జిల్లా అధ్యక్షులు ఎన్.రమణారెడ్డి అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగ పెన్షనర్లకు ఇవ్వాల్సిన బకాయిలను తక్షణమే చెల్లించాలన్నారు. బకాయి పడ్డ డిఎలు ఇవ్వాలన్నారు. పిఆర్సీ కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఐఆర్ మంజూరుపై ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రామాంజనేయులు, నాయకులు జి.సూర్యుడు, కె.చంద్రశేఖర్, నాగరాజు, ప్రసాద్, ఫణిభూషణ్, హనుమంతప్ప, శివయ్యఆచారి, సురేష్, కృష్ణమూర్తి, కృష్ణమోహన్, వెంకటరమణయ్య, కేశవ నాయుడు, శివశంకర్, మాదన్న, నారాయణస్వామి, సూర్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'పది' విద్యార్థికి అభినందన

బుక్కరాయసముద్రం : పదోతరగతి పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన మండల కేంద్రంలోని న్యూ ఎస్సీ కాలనీకి చెందిన రాకెట్ల సాహితిని పలువురు శుక్రవారం అభినందించారు. సాహితి ఉరవకొండలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యనభ్యసించి పదో తరగతిలో 561 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచింది. దీంతో ఎపి గ్రామ పంచాయతీ వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో విద్యార్థినిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు పార్వతి, సిపిఎం మండల కార్యదర్శి ఆర్.కుళ్లాయప్ప, సిఐటియు మండల కార్యదర్శి సి.నాగేంద్ర, పంచాయతీ వర్కర్ల యూనియన్ నాయకులు ఎర్రకొండప్ప, ఎర్రినాగప్ప, నాగరాజు, నాగేంద్ర, బాలప్ప, వెంకటలక్ష్మి, లక్ష్మీదేవి, పవిత్ర, తదితరులు పాల్గొన్నారు.

మామిడి సాగులో జాగ్రత్తలు అవసరం

బెలుగుప్ప : మామిడి సాగు చేస్తున్న రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రొఫెసర్ డాక్టర్ ఎం.రామయ్య అవగాహన కల్పించారు. శుక్రవారం కళ్యాణదుర్గం డివిజన్‌లో క్షేత్రస్థాయిలో పర్యటించిన ఆయన మామిడి సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సస్యరక్షణ చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారి కృష్ణతేజ, ఆర్‌బికె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాల్సిందే..

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్

కలెక్టర్‌తో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును కూటమి ప్రభుత్వం పునరుద్ధరించాల్సిందేనని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు అనుబంధం నగర కార్యదర్శి వెంకటనారాయణ అధ్యక్షతన స్థానిక కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహినంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు అన్యాయం చేసిందని, తాము అధికారంలోకి వస్తే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని కూటమి నాయకులు హామీ ఇచ్చారన్నారు. ఈమేరకు ఎన్నికల హామీలో కూడా పొందుపర్చారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే పదినెలలు గడుస్తున్నా హామీ అమలుకు ప్రభుత్వం పూనుకోకపోవడం బాధాకరమన్నారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ చట్టం ఉండాలనే సిఐటియు నాయకత్వంలో అనేక సంవత్సరాలు దేశవ్యాప్తంగా కార్మికులు పోరాటాలు చేశారని గుర్తు చేశారు. అప్పట్లో సిపిఎం ఎంపీలు పార్లమెంటులో ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీసి చట్టం చేయడంలో కీలకంగా వ్యవహరించారన్నారు. రాష్ట్రంలో ఒకశాతం చొప్పున బోర్డుకు జమ చేసిన చెస్ తాలూకా నిధులు రూ.4298 కోట్ల నిధులు ఉన్నాయని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి శాసనమండలిలో తెలిపారన్నారు. కావున వెంటనే ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి రామాంజనేయులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌వి నాయుడు, నగర కార్యదర్శి ముత్తుజా, ఆటో యూనియన్ జిల్లా నాయకులు ఇర్ఫాన్, గ్రానైట్, టైల్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు, ఎర్రిస్వామిరెడ్డి, వీరయ్య, మజీద్ రజాక్ భాటియా, రాడ్ బెండర్ వర్కర్స్ యూనియన్ నాయకులు సూర్యనారాయణ, అబ్బాస్, రామాంజనేయులు, కృష్ణ, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ముత్యాలప్ప, జిలాన్, వెంకటేష్, తిమ్మరాజు, నరసింహ, శివసాయి, సూర్యనారాయణ, పామిడి మండల కార్యదర్శి, మల్లేష్, వేణు, బెలుగుప్ప అశోక్, నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్

ప్రజాశక్తి-పామిడి

నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయ ఆవరణలో పామిడి, గుత్తి ఇన్‌ఛార్జి గుమ్మనూరు ఈశ్వర్‌తో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా కశ్మీర్‌లోని పెహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో మరణించిన మృతులకు నివాళులర్పించారు. అనంతరం ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగు డ్రెయినేజీలు, సీసీ రోడ్లు, విద్యుత్ సమస్యలు, పెన్షన్ సమస్యలు, నీటి సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోపాల్, టిడిపి నాయకులు బొల్లు శ్రీనివాస్‌రెడ్డి, కత్రిముల ప్రభాకర్‌చౌదరి, ముసిలిరెడ్డి, బొమ్మామోహన్, 4 వార్డు రవి, జనసేన మండల అధ్యక్షుడు ధనుంజయ, అధికారులు పాల్గొన్నారు.

ఖరీఫ్ సాగుకు ప్రణాళికలు సిద్ధం చేయండి

జిల్లా వ్యవసాయ అధికారిణి యు.ఉమామహేశ్వరమ్మ

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారిణి యు.ఉమామహేశ్వరమ్మ

ప్రజాశక్తి-అనంతపురం

స్థానిక రైతుల అవసరాలకు అనుగుణంగా ఖరీఫ్-2025 సాగు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా వ్యవసాయ అధికారిణి యు.ఉమామహేశ్వరమ్మ సంబంధిత మండల వ్యవసాయ అధికారులు, రైతు సేవాకేంద్రం సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం స్థానిక జెడిఎ కార్యాలయంలో అనంతపురం వ్యవసాయ డివిజన్ ఎడిఎ ఎం.రవి అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ 2025-25, మట్టి నమూనాల సేకరణ, మట్టి నమూనాల లక్ష్యాలు, ప్రగతి, లక్ష్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు జె.శశికళ, సోమశేఖర్, సాయిలక్ష్మి, శ్యాంసుందర్‌రెడ్డి, సుచరిత, శ్రీవాణి, విజయకుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు బి.మురళీకృష్ణ, అలేఖ్య, సుజిత, రంజితా రాణి, శైలజ, జ్ఞానజ్యోతి, పవన్‌కుమార్, జెడిఎ కార్యాలయం టెక్నికల్ వ్యవసాయ అధికారులు వెంకటకుమార్, రాకేష్‌నాయక్, బాలానాయ, రైతు సేవాకేంద్రం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నిధులను సద్వినియోగం చేసుకోండి

జెఎన్‌టియు విసి హెచ్.సుదర్శనరావు

మాట్లాడుతున్న జెఎన్‌టియు విసి హెచ్.సుదర్శనరావు

ప్రజాశక్తి-అనంతపురం

సోషియల్ రెస్పాన్సిబులిటీలో భాగంగా కార్పొరేట్ సంస్థలు విద్యాసంస్థలకు కేటాయిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవాలని జెఎన్‌టియు విశ్వవిద్యాలయం ఉపకులపతి హెచ్.సుదర్శనరావు పిలుపునిచ్చారు. శుక్రవారం వర్సిటీ ఉపకులపతి కాన్ఫరెన్స్ హాలులో విసి అధ్యక్షతన ఐసిఐసిఐ ఫౌండేషన్ వారితో యూనివర్సిటీ డైరెక్టర్లు, వివిధ విభాగాల ఆధిపతులతో సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐసిఐసిఐ కార్పొరేట్ సోషియల్ రెస్పాన్సిబిలిటీ (సిస్ఆర్) ఫండ్స్ సంబంధించి విద్యార్థులు, అధ్యాపకులకు దిశానిర్దేశం చేశారు. ఐసిఐసిఐ ఫౌండేషన్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఆర్.శరత్‌కుమార్ ఐసిఐసిఐ, సిఎస్ఆర్ ఫండ్స్ మార్గ దర్శకాలు గురించి అధ్యాపకులకు విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్య, ఓఎస్‌డి విసి ఎన్.దేవన్న, డిఎపి ఎస్‌వి సత్యనారాయణ, పిఆర్ భానుమూర్తి, నాగప్రసాద్ నాయుడు, జివి సుబ్బారెడ్డి, బి.ఈశ్వర్‌రెడ్డి, వైశాలి ఘోర్పడే, జి.ప్రశాంతి, ఆర్.కిరణ్మయి, పద్మసువర్ణ, విబి చిత్ర, సి.శోభాబిందు, కళాశాల ప్రిన్సిపాల్ పి.చెన్నారెడ్డి, ఎంబీఏ విభాగాధిపతి బి.చంద్రమోహన్‌రెడ్డి, వివిధ విభాగాల ఆధిపతులు భువనవిజయ, ఎం.రామశేఖర్‌రెడ్డి, కళ్యాణ్‌కుమార్, కళ్యాణిరాధ, జి.మమత, అజిత, రాజశేఖర్, జరీన, బిఓం ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

'పది' ఫలితాల్లో 'ట్రెల్లిస్' సత్తా

పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన ట్రెల్లిస్ విద్యార్థులు

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని అశోక్‌నగర్‌లో ఉన్న ట్రెల్లిస్ పాఠశాల విద్యార్థులు 10వ తరగతి ఫలితాల్లో సత్తా చాటారు. పాఠశాలకు చెందిన విద్యార్థిని శైలజ 575 మార్కులు సాధించి ప్రతిభ చాటారు. 23 మంది విద్యార్థులకు 23 మందీ ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 500 మార్కులకుపైగా 16 మంది సాధించారన్నారు. మధురిమ, అమీనా, త స్కిన్ 537, దీక్షిత 530, హర్షిత్ 518, జయవర్ధన్ 516, బృందన్ 512 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ వడ్ల శ్రీకాంత్, డైరెక్టర్ ఆంజనేయులు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

వేసవికి సిద్ధమైన 'ఆక్వాత్రిల్స్'

బెంగళూరు తరహాలో వాటర్ పార్క్ - విద్యాసంస్థలకు రాయితీ - మేనేజింగ్ పార్టనర్ మదమంచి గంగానాయుడు

సుందరంగా ఉన్న వాటర్ పార్క్



పార్టనర్ మదమంచి గంగానాయుడు

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

వేసవి సెలవులు అనగానే కుటుంబ సమేతంగా సంతోషంగా గడపటానికి వినోదభరిత ప్రదేశాలను వెతుకుతాం. విహార యాత్రలు, వినోదభరిత కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తాము. ముఖ్యంగా పిల్లలు, పెద్దలు నీటి ప్రవాహాలు, జలపాతలువున్న ప్రాంతాలకు వెళ్లానుకుంటారు. అందుకే తెలుగు రాష్ట్రాలలో బెంగళూరు, హైదరాబాద్‌లో వాటర్ పార్కులకు ప్రజలు వెళ్తుతున్నారు. అలాంటి వారిని దృష్టిలో ఉంచుకుని అనంతపురం-బెంగళూరు హైవేలో హంపాపురం వద్ద రాయలసీమలో స్థాయిలో దాదాపు మూడెకరాల్లో ఆక్వాత్రిల్స్ పేరుతో గొప్ప వాటర్ పార్కును ఏర్పాటు చేశారు. పిల్లలు, పెద్దలకు అద్భుతమైన ఆనందం, ఆహ్లాదం, వినోదం పంచటానికి అన్నిహంగులతో పార్కును ముస్తాబు చేసినట్లు మేనేజింగ్ పార్టనర్స్ మదమంచి గంగానాయుడు, కె.బసప్ప తెలిపారు. వేసవి సందర్భంగా విద్యాసంస్థలు పలు ప్రయివేట్ సంస్థలకు రాయితీ అందిస్తున్నట్లు చెప్పారు. ఆక్వాత్రిల్స్‌లో పిల్లల పుట్టినరోజులు, గెట్‌టుగెదర్ పార్టీలు, కంపెనీ సమావేశాలు, పూల్ సైడ్ పార్టీలు, కుటుంబ సమేత కార్యక్రమాలు డే అండ్ నైట్ చేసుకునేందుకు వీలుగా అన్ని రకాల సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. ప్రజలు కుటుంబ సమేతంగా సంతోషంగా గడపటానికి వీలుగా వాటర్ గేమ్స్, స్లైడ్స్, రైన్ డాన్స్, టాట్స్ కిడ్స్, వాక్ స్ట్రీట్, లాన్ వంటి ప్రత్యేకతలు ఉన్నాయన్నారు. వాటర్ పార్క్ రెస్టారెంట్ అందుబాటులో వుండడంతో రోజంగా గడిపే వారికి కావాలసిన రుచికరమైన వంటకాలు సైతం అందుబాటులో ఉంటాయన్నారు. ప్రవేశ రుసుం రూ.400 వసూలు చేస్తున్నట్లు తెలిపారు. వాటర్ పార్కు వచ్చే వారు నైలాన్ స్విమ్మింగ్ డ్రస్ తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. లేనిపక్షంలో నిర్ణయించిన ధరను చెల్లించి తమ కార్యాలయంలో పొందవచ్చన్నారు. మొబైల్ కవర్లు, కాప్స్, గాగుల్స్ తదితర వస్తువులు లభిస్తాయన్నారు. కష్టమర్ల సౌకర్యార్థం లాకర్ సదుపాయం కలదన్నారు. రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. వాటర్ పార్క్ సందర్శనకు గ్రూపు డిస్కౌంట్ సదుపాయం కల్పించినట్లు చెప్పారు. విద్యా, వ్యాపార, వాణిజ్య సంస్థలు ఏవైనా గ్రూపు బుకింగ్ చేసుకుంటే టికెట్ ధరలో డిస్కౌంట్ సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు.

ఘనంగా మౌర్య స్కూల్ వార్షికోత్సవం

కార్యక్రమంలో మాట్లాడుతున్న వక్తలు

పెద్దపప్పూరు : మండలం పరిధిలోని చిన్నపప్పూరు గ్రామ సమీపంలో ఉన్న మౌర్య స్కూల్ 25వ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని యువకులు వైద్యులు లక్కినేని హరిప్రసాద్, ప్రవచనం వక్త ఇస్కాన్ ప్రతినిధి గౌర హరిదాస్ మోరల్, స్కూల్ అధినేత లక్కినేని ఆంజనేయులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మౌర్య పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు నాణ్యమైన, క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తుండటం సంతోషకరమన్నారు. ముఖ్యంగా ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత సాధించడం గర్వించదగ్గ విషమయన్నారు. అనంతరం పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ అధ్యాపకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

అపుస్మా రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం

రాష్ట్ర అధ్యక్షుడిని సన్మానిస్తున్న అపుస్మా నాయకులు

అనంతపురం : జిల్లాకు మొట్ట మొదటిసారిగా విచ్చేసిన అపుస్మా రాష్ట్ర అధ్యక్షులు తులసి విష్ణుప్రసాద్, ఐటి అడ్వైజర్ మస్తాన్‌రావును శుక్రవారం నగరంలోని కమలానగర్‌లో ఉన్న అపుస్మా కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అపుస్మా జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి, కార్యదర్శి రవిశంకర్ ప్రసాద్, రాష్ట్ర కోఆర్డినేటర్ కె.పుల్లారెడ్డి, రాష్ట్ర నాయకులు ఎం.నాగరాజు, జిల్లా గౌరవాధ్యక్షులు నాయుడు, జిల్లా అధ్యక్షులు కె.సుబ్బారెడ్డి, జనరల్ సెక్రటరీ ఎస్.రవిశంకర్ ప్రసాద్, రామచంద్రారెడ్డి, సూర్యనారాయణరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శశిభూషణ్, అన్వర్, శ్రీనివాసరెడ్డి, నార్పల శ్రీనివాస్, మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోండి

పుట్లూరు : మండలంలోని రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి కాత్యాయిని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో రైతుల రిజిస్ట్రేషన్ కొన్ని సాంకేతిక సమస్యలు ఉండేవని, ప్రస్తుతం అవన్నీ తొలగిపోయాయన్నారు. కావున రైతులు తప్పనిసరిగా మీ పరిధిలోని రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేయించుకోవాలని కోరారు.

బాల్య వివాహాలపై అవగాహన

పెద్దపప్పూరు : కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం మండలం కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ బాలబాలికలకు వివాహ వయస్సు వచ్చిన తర్వాతనే పెళ్లిళ్ల చేయాలన్నారు. అలాకాకుండా బాల్య వివాహాలు చేస్తే అనేక ఆరోగ్య సమస్యలు వస్తుయన్నారు. ఇకపోతే వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పిల్లలను చెరువులు, బావల వద్దకు పంపొద్దన్నారు. ఈకార్యక్రమంలో ఎపిఎం శివకుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నీటితొట్టెలను పూర్తి చేయండి

పుట్లూరు : ఉపాధి హామీ పథకం కింద మండలంలో చేపట్టిన నీటి తొట్టెలతోపాటు ఫారంపాండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని ఎపిడి పుల్లారెడ్డి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ అలివేలమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకుని ప్రతి పంచాయతీలో నిర్మిస్తున్న నీటితొట్టెలు, ఫారంపాండు పనులను పూర్తి చేయాలన్నారు. అలాగే ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ నరేంద్ర, ఇసి అంజనకుమార్, టిఎలు, బిఎఫ్‌టిలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకు మరమ్మతులు చేపట్టాలి

ఉరవకొండ : వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలో ఉన్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు గట్టుకు మరమ్మతులు చేపట్టాలని శాసనమండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మన్ ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గట్టు పగుళ్లు ఏర్పడి ట్యాంకు భవిష్యత్తుకే ప్రమాదం పొంచి ఉందన్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకు గట్టుకు మరమ్మతులు చేపట్టాలన్నారు.

28న ఉచిత గుండె వైద్యశిబిరం

గుత్తి : గుత్తిలో ఈనెల 28న ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు జ్యోతి ప్రథమ చికిత్స కేంద్రం నిర్వాహకులు డాక్టర్ వి.నాగేంద్ర శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరంలో బిఆర్ బిఎస్, బిపి, ఇసిజి, 2డి ఎకో పరీక్షలను ఉచితంగా చేస్తామన్నారు. అనంతపురంలోని కిమ్స్ సవీరా ఆసుపత్రికి చెందిన వైద్య నిపుణులు రోగులకు పరీక్షలు నిర్వహిస్తారన్నారు. పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా ఉన్న జ్యోతి ప్రథమ చికిత్స కేంద్రం వద్ద శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

వడ్డీ కట్టించుకుని పంట రుణాలు రెన్యువల్ చేయాలి

యాడికి : కేవలం వడ్డీ మాత్రమే కట్టించుకుని పంట రుణాలను రెన్యూవల్ చేయాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడు యాదవ్, మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఓబిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని కెనరా బ్యాంకు మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వడ్డే రాముడు, చిన్న కుల్లాయిరెడ్డి, వెంకటస్వామి, ఆంజనేయులు, పుట్లూరు నరసింహులు, వెంకటరమణ, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

'పది' ప్రతిభా విద్యార్థులకు సన్మానం

ప్రతిభ కనబరిచిన విద్యార్థినులతో అతిథులు

నార్పల : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలో 500 పైబడి మార్కులు సాధించిన నార్పల మండలం బొందలవాడ గ్రామానికి చెందిన కావ్యశ్రీ, యశ్వని, భార్గవి, గాయత్రి, శిరీషాను శుక్రవారం వెంకట్ వకుళ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఛైర్మన్ ఆలం వెంకట నరసానాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదువుతూ బొందలవాడ గ్రామానికి చెందిన కావ్యశ్రీ 586 మార్కులు సాధించడం తమ గ్రామానికే గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసమూర్తి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

గుత్తి : మండలంలోని కొత్తపేట గ్రామ శివారులో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. యాడికి మండలం చందన గ్రామానికి చెందిన నారాయణమ్మ చేయి విరిగింది. దీంతో ఆమె కుమారుడు ఆటో డ్రైవర్ ప్రసాద్ నారాయణమ్మను చికిత్స చేయించేందుకు అనంతపురానికి ఆటోలో బయలుదేరారు. అయితే మార్గ మధ్యలో గుత్తి పట్టణంలోని బెస్తగేరికి చెందిన వెంకటలక్ష్మి ఆటోను ఆపి ఎక్కారు. అనంతరం ఆటో గుత్తి వైపునకు వెళ్తుండగా కొత్తపేట గ్రామ శివారులో 67వ జాతీయ రహదారిపై ఎదురుగా ఇటుకల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌ను ఆటో వెనుక నుంచి వేగంగా వెళ్లి ఢీకొంది. ప్రమాదంలో నారాయణమ్మ, వెంకటలక్ష్మి, ఆటోడ్రైవర్ ప్రసాద్‌కు తీవ్రగాయాలయ్యాయి. గాయపడిన వారిని గమనించిన స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్సలకు ముగ్గురిని అనంతపురం తీసుకెళ్లారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

లేబర్ కోడ్‌ల రద్దుకు పోరాటం

ప్రజాశక్తి-గుంతకల్లు

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏకపక్షంగా తెచ్చిన లేబర్ కోడ్‌ల రద్దు కోసం పోరాటాలు చేద్దామని ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మేడేను జయప్రదం చేయాలని గోడపత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి, ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం కార్మికులను,రైతాంగాన్ని కార్పొరేట్లకు బానిసలుగా మార్చేందుకు నాలుగు లేబరు కోడ్లు, అగ్రి మార్కెటింగ్ చట్టాలు తీసుకొచ్చిందన్నారు. వాటికి వెంటనే రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, కమిటీ సభ్యులు రామ్ దాస్, నారాయణ, బాసా, విశ్వనాథ్, జానయ్య, గోపీకృష్ణ, గడేకల్ రామాంజి, తదితరులు పాల్గొన్నారు.

పౌరాణిక నాటక ప్రదర్శన

ప్రజాశక్తి-పామిడి

మండలంలోని గజరాంపల్లి గ్రామంలో గురువారం రాత్రి ప్రభుత్వ సృజనాత్మక తెలుగు భాష సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలోని సత్య హరిశ్చంద్ర పౌరాణిక రంగస్థల నాటకం ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో స్వరరాగ నాటక కళా సమితి ఉచిత శిక్షణాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.దేవరాజు, నరహరి, దేవరాజు, రమణమూర్తి, ఆంథోని, నారాయణరెడ్డి, హనుమంతరెడ్డి, సుధాకర్, చితంబరరెడ్డి, అరుణ కుమారి, నాగవేణి, మస్తాన్, తదితరులు నటించారు. అనంతరం గ్రామ పెద్దలు దేవరాజుకు బెస్ట్ సుబ్రమణ్యం, తదితరులను సన్మానించారు.

ఎడిఎ రవికి సన్మానం

ప్రజాశక్తి -అనంతపురం

రాప్తాడు మండల కేంద్రములో గురువారం ఎమ్మెల్యే పరిటాల సునీత చేతులు మీదుగా రాయితీ వ్యవసాయ పరికరాలు పంపిణీ కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన అనంతపురం వ్యవసాయ డివిజన్ ఎడిఎ ఎం.రవికి డివిజన్ పరిధిలో మండల వ్యవసాయ అధికారులు మరియు సిబ్బంది జెడి ఏ కార్యాలయం లో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు జె. శశికళ సోమశేఖర్ శ్రీవాణి, విజయ్ కుమార్, సుచరిత, సాయి లక్ష్మి, శ్యాంసుందర్ రెడ్డి ఏఈవోలు మురళి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో మలేరియా దూరం

ప్రజాశక్తి-అనంతపురం

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా మలేరియా వ్యాధిని దూరం చేయవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ భ్రమరాంబికా దేవి సూచించారు. శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మలేరియా నివారణ విభాగం అధికారి ఓబులు ఆధ్వర్యంలో నగరంలో నిర్వహించిన ర్యాలీని డిఎంహెచ్ఒ ప్రారంభించారు. ఇందులో భాగంగా మలేరియా వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలను వివరించారు. 2030 సంవత్సరం నాటికి మలేరియా వ్యాధిని నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి నారాయణస్వామి, నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అంజనకుమార్ కోడె, సహాయ మలేరియా అధికారి సత్యనారాయణ, ఇన్‌ఛార్జి డెమో త్యాగరాజు, డిప్యూటీ హెచ్ఇఒ గంగాధర్, మలేరియా విభాగం సబ్ యూనిట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మలేరియా నివారణ దినోత్సవంలో డిఎంహెచ్ఒ ఇబి దేవి

ర్యాలీని ప్రారంభిస్తున్న డిఎంహెచ్ఒ ఇబి.దేవి

శింగనమల : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా మలేరియా వ్యాధిని దూరం చేయవచ్చని తరిమెల వైద్యాధికారి డాక్టర్ శంకర్‌నాయక్ అన్నారు. ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా 'మలేరియా అంతం మనతోనే' అనే నినాదంతో మండల కేంద్రంలో ర్యాలీ, ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ దోమకాటు వల్ల మలేరియా, డెంగ్యూ వంటి ప్రాణాంతక జబ్బులు సంభవిస్తాయన్నారు. దోమలను నివారించాలంటే తప్పనిసరిగా పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. దోమలు పుట్టకుండా ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమతెరలు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ గంగాధర్, సూపర్‌వైజర్ అశ్వర్థనారాయణ, ఆరోగ్య కార్యకర్తలు నాగరాజు, భారతి, మోహనమ్మ, పద్మ, శైలజ, ఆశాబీ, వరలక్ష్మి, ఈశ్వరమ్మ, శ్రీలక్ష్మి, ఆశా కార్యకర్తలు కాంతమ్మ, వెంకటమ్మ, మంజుల, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

నార్పల : పరిసరాల పరిశుభ్రతతో మలేరియాను అంతం చేయవచ్చని ఆరోగ్యశాఖ సూపర్‌వైజర్ అక్కులప్ప అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కోటవీధిలో మలేరియా వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు సావిత్రి, శేఖర్‌స్వామి, ఏఎన్ఎం అరుణ, ఆశా కార్యకర్తలు ఫాతిమా, అంజనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అలాగే మండల పరిధిలోని బి.పప్పూరు ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్యాధికారి డాక్టర్ కె.హాజీరా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు శ్రీరాములు, అనసూయమ్మ, ఏఎన్ఎం అంజలి, స్టాఫ్‌నర్స్ రాజేశ్వరి, ఫార్మాసిస్ట్ రూబియా, ఇందిరమ్మ పాల్గొన్నారు.

బెలుగుప్ప : మలేరియా వ్యాధిపై అవగాహన పెంచుకోవడం మనందరి బాధ్యత అని డాక్టర్ లక్ష్మీనాయక్ అన్నారు. ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవాన్ని శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కడప జోనల్ మలేరియా అధికారి డాక్టర్ కార్తీక్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ ప్రియాంక, విజయ్‌కుమార్, కోదండరామిరెడ్డి, వెంకటరమణ, సరోజ, వసంత, అజయ్‌కుమార్, నవీన్, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

యాడికి : ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ వైద్యులు పరమేశ్వర, తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి చిగురుపాటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పరమేశ్వర్, తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు, సిహెచ్ఒ జుబేదా, సూపర్‌వైజర్ రామ్‌ప్రసాద్‌గౌడ్, ఎల్‌డి కంప్యూటర్ సరితాదేవి, ఆశాకార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

శింగనమల, నార్పల మండలాల్లో ర్యాలీలు నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

కళ్యాణదుర్గంలో కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న యుటిఎఫ్ నాయకులు

ఉగ్రదాడిపై నిరసనలు

అనంతపురంలో నిరసన తెలుపుతున్న జనసేన నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం

జనసేన అధ్యక్షులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు మూడు రోజుల పాటు సంతాపదినాలు నిర్వహిస్తున్న విషయం విధితమే. అందులో భాగంగా మూడవ రోజు శుక్రవారం జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ ఆధ్వర్యంలో శుక్రవారం సప్తగిరి సర్కిల్ కూడలిలో భారీ మానవహారం నిర్మించారు. ఈ సందర్భంగా వరుణ్ మాట్లాడుతూ... దేశ సమగ్రత శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలను ఎన్డీఏ ప్రభుత్వం సహించదన్నారు. ప్రపంచమే ఊహించని రీతిలో గుణపాఠం చెప్పి తీరుతామన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, కార్యక్రమాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్, రాయలసీమ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత, జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, జిల్లా కార్యదర్శులు సంజీవ రాయుడు, కిరణ్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శులు జయమ్మ, ఆవుకు విజయకుమార్, నగర ఉపాధ్యక్షుడు జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శులు మేదర వెంకటేష్, హిమామ్ హుస్సేన్, శ్రీ పెండ్యాల చక్రపాణి, కె ఎల్ ఎస్ చోటు, నగర కార్యదర్శులు విశ్వనాథ్, లాల్ స్వామి, కుమ్మర మురళి, సంపత్, వల్లంశెట్టి వెంకటరమణ, నగర సహాయ కార్యదర్శి నెట్టికంటి హరీష్, కార్యక్రమాల కమిటీ సభ్యులు సంతోష్, మధు, చిన్న వీరమహిళలు అనసూయ, దాసరి సరిత, మంజుల, శరణ్య నాయకులు చిరు, మధుసూదన్, వెంకట సాయి, హరికృష్ణ,వంశీ, చిన్న తదితరులు పాల్గొన్నారు.

గుత్తి : కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉన్న పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడులను వ్యతిరేకిస్తూ గుత్తిలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయవాదులు నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక న్యాయస్థానాల ప్రాంగణం నుంచి ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా గాంధీ కూడలి వరకు ర్యాలీ కొనసాగింది. పాకిస్తాన్, ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులను కూకటివేళ్లతో తుద ముట్టించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ శుక్రవారం మండలంలోని కిష్టిపాడు గ్రామంలో సిపిఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఇందులో భాగంగా పాక్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణరెడ్డి, వెంకటరాముడుయాదవ్, రంగస్వామి, ఆదినారాయణ, అల్లాబకాష్, ముత్యాలరెడ్డి, నారాయణస్వామి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ముస్లిముల ప్రత్యేక ప్రార్థనలు

అనంతపురం సిటీ : కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిలో మృతిచెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ నగరంలోని సాయినగర్‌లో ఉన్న మసీదులో పలువురు ముస్లిములు శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఉగ్రవాద చర్యలను తప్పుపడుతూనే మత విద్వేశాలను రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. సోదర భావంతో మెలుగుతున్న దేశంలో ఉగ్రవాదం ద్వారా చిచ్చుపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని, వాటిని తుద ముట్టించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ గౌస్, ముతవల్లి కరీముల్లా, అఫిసాబ్, మునవర్, మెహఫిల్ తాజుద్దీన్, జమద్, తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం : పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడులకు వ్యతిరేకంగా శుక్రవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని వినాయక కూడలిలో నిరసన ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హెచ్.మల్లేశప్ప, న్యాయవాదులు పాల్గొన్నారు. సాయంత్రం సిఐటియు, ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్, అంగన్వాడీ వర్కర్ల యూనియన్ల ఆధ్వర్యంలో వినాయక కూడలి నుంచి లక్ష్మీబజార్ కూడలి వరకు కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. ఉగ్రవాదాన్ని అంతం చేయాలని నినాదాలు చేశారు. ర్యాలీలో సిఐటియు నాయకులు మల్లికార్జున, ఎస్ఎఫ్ఐ నాయకులు బంగి శివ, వలి, గౌతమ్, అభిషేక్, అరవింద్, యుటిఎఫ్ నాయకులు వెంకట్రామిరెడ్డి, హనుమంతరెడ్డి, రవికుమార్, మురళి, నాగరాజు, సుబ్రహ్మణ్యం, వేణుగోపాల్‌శెట్టి, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు మేరీ, రాధమ్మ, ఆయా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్ : మండలంలోని ముస్లింలు శుక్రవారం నల్లబ్యాడ్జీలు ధరించి నమాజులో పాల్గొని ఉగ్రదాడులకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ ఉగ్రవాదులు పర్యాటకులపై కాల్పులు జరిపి ప్రాణాలు తీయడం పిరికిపందచర్య అన్నారు. భారతదేశంలో అన్ని మతాల ప్రజలు సోదర భావంతో జీవిస్తున్నారన్నారు. ఇలాంటి లౌకిక దేశంలోకి అక్రమంగా చొరబడి దుర్మార్గాలకు పాల్పడే వారిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకున్నా సంపూర్ణ మద్దతు ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో మసీదు ముతవల్లీలు, ముస్లింలు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్ : ఉగ్రదాడిని నిరసిస్తూ యుటిఎఫ్ జోనల్ శాఖ, సిఐటియు సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని టీ సర్కిల్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. దేశంలో ఉన్న హిందూ, ముస్లిలందరూ ఐక్యంగా ఉంటూ భవిష్యత్తులో పొరుగు దేశానికి బుద్ధి చెప్పాలన్నారు. అలాగే ప్రభుత్వం తీసుకునే అన్ని చర్యలకు మద్దతు ఇస్తున్నామని తెలిపారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా అంతం చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఈశ్వరయ్య, జిల్లా కౌన్సిలర్ అర్జున్, అబ్దుల్ వహాబ్‌ఖాన్, జనవిజ్ఞాన వేదిక జిల్లా కన్వీనర్ చిత్తప్ప, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అచ్యుత్ ప్రసాద్, అంగనవాడీ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి పాతక్క, యుటిఎఫ్ సీనియర్ నాయకులు రాజన్న, తిప్పేస్వామి, బద్దేనాయక్, ఓబులేష్, తిమ్మప్ప, సన్ని, రామాంజనేయులు, రాము, చిరంజీవి, అబ్దుల్ కరీం, శ్రీనివాసులు, వెంకటేశులు, తిరుపాల్‌నాయక్, కదిరప్ప, వెంకటేశులు, మహేష్, సంపత్ గురుజీ, సిఐటియు నాయకులు వన్నూరుస్వామి, ఈశ్వర్, తిమ్మప్ప, తులసి, తదితరులు పాల్గొన్నారు.